కథ

# మధుర భావాలు

అయ్యగారి శ్రీనివాసరావు

**"తళ తళ మెరిసే తారకలారా ఇలకే దిగిరండీ..మీలో వెలిగే లేత వెలుగులూ మా చెలి కన్నుల నింపండి..ఆ వెలుగులలో ఆ చెలి ప్రియుడూ ఆనందించాలీ" మంద్రస్వరంతో వసంత ప్రభాత పవన తరంగాలలో తేలుతూ ప్రవల్లిక కర్ణపుటాల్ని తాకిందా పాట చరణం.**

'ఆహ్..ఎంత సుకుమారమైన భావన? ఎంత మధురమైన కోరిక..?' మదినిండా మధురమైపోయిన ప్రవల్లిక అనుకుంటూండగా ఆ చరణం పూర్తయి ఆ పాట పల్లవి అదే శృతిలో వినిపించింది.

''నీ పుట్టిన రోజు..నీ నోములు పండిన రోజు..భువిలో దివిలో కనివిని ఎరగని అందాలన్నీ అందే రోజూ'' అని.

అప్పుడు గుర్తొచ్చిందామెకి, అదేదో కాకతాళీయంగా వేసిన పాట కాదని, తన పుట్టిన రోజుకి గగన్ శుభాకాంక్షలు ఆ రకంగా చెబుతున్నాడని. అప్పుడు చూసింది గగన్ వాటా వైపు. పెరటి గోడకి లైట్ పెట్టే చోట కనీకనిపించనట్లు టేపేతో అంటించిన హై ఫ్రీక్వెన్సీ స్పీకర్ స్వల్పమైన రూపం, స్పష్టమైన ధ్వని. 'పిట్ట కొంచెం కూత ఘనం' అంటే ఇదేనేమో! అసలు గగన్‌కి ఇలాంటి ఆలోచనల్నీ ఎలా వస్తాయో' అనుకుంది.

అతడు చేసేవన్నీ ఇలాంటి పనులే. అతి చిన్న పనులే కాని, భలే గమ్మత్తుగా వుంటాయి. మాట్లాడే మాటలు కూడా అతి సామాన్యమైనవే. కానీ ఎంతో భావస్ఫోరకంగా వుంటాయి.

''ఏం? కనిపించి చెప్పకుండా వినిపిస్తున్నాడు శుభాకాంక్షలు అనుకుంటున్నావా ప్రవల్లికా!'' గంభీరమైనా మృదువుగా వినిపించింది గగన్ కంఠం. ఒక్కసారిగా తుళ్ళిపడింది. ఆ మాటలెట్నుంచి వస్తున్నాయో అర్థం కాలేదు కొన్ని క్షణాలు. అర్థమయాక వెనక్కి తిరిగింది.

నూతి వెనక నుంచి మల్లెతుప్పల్ని తప్పించుకుంటూ వస్తున్నాడు గగన్..అతని చేతిలోని ప్లేట్ నిండా మల్లెపూలు, కనకాంబరాలు, మరువపు కొమ్మలు వున్నాయి. అప్పుడే కోసినట్లున్నాడు. ప్రవల్లిక దగ్గరకొస్తూనే ''ప్రవల్లికా! నీ పుట్టిన రోజుకి నా చిరు కానుక'' అంటూ ''ఏ పారిజాతమ్ము లీయగలనో సఖీ!...గిరిమల్లికలు, గరిక పూవులు తప్ప'' అంటూ రాగయుక్తంగా పాడుతూ ఆ పూలపళ్ళాన్నామె చేతికందించాడు.

ఆ మాటలు విన్న ప్రవల్లిక హృదయం ఆనందాతిశయంతో ఉప్పొంగిపోయింది. 'ఆత్మీయంగా పలకరించే పలకరింపు ఎంత ఆనందాన్ని కల్గిస్తుంది?' అన్పించింది. ఆ భావనతోనే ఆమె కనుకొలకులు నీటితో నిండి జలజలా ముత్యాల్లా రాలాయి. ఆ నీటి బొట్లని పయ్యెద తనలోకి ఇముడ్చుకుంది.

''చూసావా ఆనందమైనా, దుఃఖమైనా లోనదాచుకుంటే ఇలాగే అవుతుంది. కాబట్టే నవ్వాలి'' అన్నాడు.

ఆ మాటకామె ఫక్కున నవ్వింది. అలా నవ్వుతున్నప్పుడామె అందాల ముఖారవిందాన్నలాగే కన్నార్పకుండా చూస్తూండిపోయాడు గగన్. కొద్దిక్షణాల్లో తేరుకుని ''ప్రపంచంలో ఆది నుంచి నేటి వరకు ఇంతమంది కవులెలా పుట్టుకొచ్చారా అనుకున్నానిన్నాళ్ళూ. అదన్నమాట అసలు విషయం. ఇప్పటికి తెలిసింది'' అన్నాడు తలా తోకా లేకుండా.

''అంటే?'' అంది అర్థంకాక ప్రవల్లిక.

''కనుల ముందు నీవుంటే కవిత పొంగి పారదా?
తొలి చిగురుల చూడగానే కలకోయిల కూయదా?
అన్నాడు కదా కవి'' అన్నాడు జవాబుగా.

ఆ మాటలామెకర్థమై చిరునవ్వు నవ్వుకుంది. అతడి మాటలలాగే వుంటాయి. వివరణ వుండదు. ఎదుటివారే కొద్ది క్షణాలాలోచించి అర్థం చేసుకోవాలి.

''చిరుకానుకైనా చిరకాలం గుర్తుండే కానుకిది. అందుకే మీరిచ్చిన ఈ కానుకకి కృతజ్ఞతలు'' అంది.

''అరెరె...అది నేనిచ్చినదనుకుంటున్నావా? భలే దానివే. నేనెవడ్ని ఇవ్వడానికి? ఆ పైవాడున్నాడు చూడు. అతడ్ని మించిన భావుకుడు మరొకడు లేడు. అతడిచ్చినవే ఇవన్నీను'' అన్నాడు ఒక్కక్షణం తన్మయత్వంతో కళ్ళుమూసుకుని.

ఆ మాటకి ప్రవల్లిక ''దేవుడు చేసినదే ఈ సృష్టంతా..కాదనను. కాని అందాన్ని అందంగా అమర్చే భావుకత అందరికీ ఉండాలికదా?'' అంది.

''సర్లే పుట్టినరోజు పాపాయికి పనులేం వుండవు గాని, నాకు మాత్రం అవతల బోల్డు పనులున్నాయి. తొందరగా వంట చేసుకుని ఆఫీసుకి తయారవాలి'' అంటూ లోనికెళిపోయాడు. అతడు వెళ్ళిన వైపే చూస్తూండిపోయింది ప్రవల్లిక. అలా ఎంతసేపుండిపోయిందో.

''వల్లీ! స్నానం చెయ్యవా? అవతల ఆఫీసుకి టైమౌతోంది'' అన్న తల్లి పిలుపుతో ఈ లోకంలో కొచ్చి నూతి వైపు అడుగేసింది. ఆమె నడిచే దారంతా విరబూసి వున్న పూల మొక్కలు. మల్లెతుప్పల నిండా పసిమొగ్గల నుండి, పరువానికొచ్చిన మొగ్గలవరకూ రకరకాల మొగ్గలు. మల్లెతుప్పల మధ్య మొక్కకీ మొక్కకీ మధ్య పసిపాప పిడికిళ్ళు బిగించినట్టు రేకలు ముడుచుకున్న మొగ్గలతో నిండిన కనకాంబరాల తుప్పలు. మధ్య మధ్య మరువపు మొక్కలు. దుబ్బుల కట్టి లేచిగుళ్ళతో అల్లిబిల్లిగా అల్లుకుని వున్నాయి. చిన్న చిన్న మడులుగా ఆ మొక్కల్ని నాటిన గగన్ ఆ మొక్కల మళ్ళకి నాలుగువైపులా చామంతి మొక్కలు బార్డర్‌లాగా పాతాడు. పూత పూర్తయినా లేత చిగుర్లతో నిగనిగలాడుతూ కనువిందు చేస్తున్నాయా చామంతి మొక్కల చిరుపొదలు. నూతికి దగ్గరలోవేసిన మడి కావడంతో నిత్యం నీటి తడి తగులుతూండడంతో కళకళలాడుతున్నాయా మొక్కలన్నీ. నూతికి మరో పక్క కాస్త దూరంలో రంగు రంగుల గులాబీ మొక్కలు పది పదిహేను రకాల్ని రంగు విడిచి రంగు మొక్కల్ని ఒక మడిగా వేసి క్రమపద్ధతిలో పెంచుతున్నాడు. ఆ పక్కనే పందిరి వేసి వాటి మీదకెక్కించిన సన్నజాజి తీగలు. పందిరి నిండా అల్లిబిల్లిగా అల్లుకుని గుత్తు గుత్తులుగా మొగ్గలతో వుంది. గోడ వారన ఏపుగా పెరిగిన మందార నందివర్ధనం చెట్లు అందినంతమేర పూలు కోయడంతో బోసిగా కన్పిస్తున్నాయి. అందనంత ఎత్తులో పూసిన పూలు చిరుగాలికి అల్లనల్లన ఊగుతూ నవ్వుతున్నట్టున్నాయి.




తల్లి అటుగా వెళుతూంటే చేతిలోని పూలపళ్ళాన్ని తల్లికందించి ప్రవల్లిక బాత్‌రూంలో దూరింది. రేకులు తాపడం చేసిన కర్రతలుపు అది. ఈమధ్యనే చేయించడంతో ధైర్యంగా లోన గడియపెట్టుకుని ఒంటిమీద బట్టలన్నిట్నీ ఒక్కొక్కటిగా విడిచి పక్కన పడేస్తోంది.

పైట తీసి చీర కుచ్చెళ్ళు తీసేస్తూంటే ఉన్న సగం బట్టలతో రేపు పూయడానికి సిద్ధంగా వున్న మందార మొగ్గలా వుంది. రైక విడిచి పక్కన పడేస్తూంటే అసూర్యంపశ్యలుగా వున్న ఆ భాగాలు తెల్లగా నున్నగా సమున్నతంగా వున్న ఆ భాగాలు విరబూయడానికి సిద్ధంగా వున్న తెల్ల తామర మొగ్గల్లా వున్నాయి. వాటి అందాన్ని చూసి ఆమె మురిసిపోయింది. ఆత్మ సంతృప్తి అన్నిట్నీ మించినది కదా! సున్నితంగా తన శరీరాన్ని తన చేతుల్తో ఒక్కసారిగా నిమురుకుంది. పులకింతలు కలగడంతో ఆగిపోయింది. ఒంటిమీద ఒక్కసారిగా నీళ్ళు పోసుకునేసరికి ఏదో తెలియని హాయి కల్గింది. కుంకుడు రసంతో తలంటు పోసుకుంది. ఆ పులుసు కంట్లో పడినట్లుంది. కళ్ళు మండుతున్నాయి. అలవాటు లేని పని. హాయిగా షాంపూతో రుద్దుకుంటే పోయేది. కానీ కుంకుడు రసం మంచిదని అప్పుడెప్పుడో గగన్ చెప్పడంతో కష్టమైనా కుంకుడు రసంతో తలంటుకోడం మొదలెట్టింది. ఇష్టమైన వాళ్ళు చెప్పిందాన్ని ఆచరించడంలో కష్టమైనా భరించడం ఎంత మధురంగా వుంటుంది? అన్పించింది.

అంతలోనే గగన్ అంటే తనకెందుకంత ఇష్టం? అతడెవరు? తానెవరు? అసలు చిలిపిగా మాట్లాడటమేకాని ఏనాడూ అతడు తనని కవ్వించడంగాని, ఆ ఆలోచన వచ్చినట్లు ప్రవర్తించడంగానీ చెయ్యలేదే. మరెందుకతడి గురించంతగా ఆలోచిస్తూంది తను. తనకి తెలియకుండానే అతడి వైపు ఆకర్షించబడుతూందెందుకూ? బహుశా అతడి క్రమశిక్షణ, మంచి అలవాట్లు మృదుస్వభావం ఇవేనేమో అతడివైపు తననాకర్షించడానికి కారణాలు అనిపించింది.

మురళి మామూలు వెదురుగొట్టమే కావచ్చు. కానీ కాలనాగు సైతం ఆ గానానికి తల వూచటం

లేదా? కర్రని కాదక్కడ చూసేది. అది పలికే స్వరాల విలువ చూడాలి. అలాగే గగన్ సామాన్యమైన ఉద్యోగే కావచ్చు. కాని అతడిలో వున్న కళాత్మకత అనన్యసామాన్యం. చిన్నమాటతో ఎలాటి వారి పెదవుల పైనైనా చిరునవ్వులు మొలిపించగలడు. గడ్డిపూవుకైనా గులాబీ అందాన్ని తేగలడు. వ్యర్థపదార్ధమైనా ముగ్ధ మనోహర రూపానికి మార్చగలడు. తమ పెరడే దానికి తార్కాణం. అతడు తమ పక్కవాటాలో దిగేనాటికి అతి మామూలుగా వున్న ఆ పెరడుని సుందరనందనవనంలా తీర్చిదిద్దాడు. కష్టించి పనిచెయ్యడమేకాని కాలాన్ని వృథా చెయ్యడం చేతకాదు.

పెరడు తమదే అయినా మొక్కల పెంపకం అతడిది కావడంతో ఆ మొక్కలమీద సర్వాధికారం అతడితే. అలాగని నిరంకుశుడు కాదు. ఒకసారి అదే భావంతో అవసరమైనా పూలుకోయకుండా వదిలేస్తే అతడన్న మాటలు తనకింకా గుర్తే.

''జడలోనో గుడిలోనో చేరకపోతే పూచిన పూలకి సార్థకత ఏమిటి? ఎంత అందమైనా ఆస్వాదించకుండా చూస్తూ కూర్చుంటే ఆవిరైపోతుంది. అందుకే అందాన్ని ఆస్వాదించాలి. ఆ అందం చెదరకుండా అనుభవించాలి'' అన్నాడు.

ఆ మాటలు గుర్తుకు రావడంతో ఆమెలో ఒక చిలిపి ఆలోచన వచ్చింది. తనూ అందగత్తే కదా! ఈ అందాలన్నీ ఎన్నాళ్ళని ఇలా దాచుకుంటుంది. ఏనాటికైనా ఒక మగాడి కౌగిట్లో నలగవలసిందే కదా? అలాంటప్పుడు ముక్కూమొహం తెలియని ఎవరోకంటే అందగాడు, సరసుడు, సౌమ్యుడు అయిన గగన్ కౌగిట్లో ఈ అందాలు నలిగిపోతే.. ఆ మేని వెచ్చదనానికి తాను మత్తుగా కరిగిపోతూంటే...ఒకరి ఊపిరిలోని వెచ్చదనం వేరొకరికి తాకుతూ మత్తుగా మెత్తగా ఒకరి కౌగిట్లో ఒకరు నలిగిపోతే ఆ హాయి ఎంత మధురమైనది.

కళ్ళతో వూసులాడే కళ్ళు, పెదవులనూ బుగ్గలనూ పలకరించే పెదవులు. ఒకరి తనువును ఇంకొకరు లతల్లా అల్లుకునే చేతులు, ఇరుపక్షాల వక్షాలు ఒరిపిడికి గురౌతుంటే.. ఒకరి నిట్టూర్పు మరొకరికి వెచ్చగా తాకుతూంటే..ఓహ్..ఏమా హాయి? అన్పించింది. అలా అన్పించినప్పుడు ఆమెకు కన్పించలేదుకానీ బుగ్గలు గులాబి మొగ్గలే అయాయి.

''ఏమే వల్లీ..ఇవాళ పూర్తవుతుందా నీ స్నానం'' అన్న తల్లికేకతో వాస్తవానికొచ్చింది. త్వరత్వరగా బట్టలు మార్చుకుని బయటపడింది ప్రవల్లిక.

★ ★ ★

'ఎందుకిలా జరిగింది?' ఆ మాట ఇప్పటికెన్నిసార్లనుకున్నాడో లెక్కలేదు గగన్‌కి. ఏ పనిలో వున్నా ఈ ఆలోచనలే వచ్చి కుదురుగా వుండనీయట్లేదతడ్ని. పోనీ ఆలోచనలు విరమించుకుందామంటే కుదరట్లేదు.

'తనకివాళేమయింది? ఎందుకీ మైమరపు? ఏమిటీ విపరీతపు తలపు?' అనుకున్నాడు.

అలా అనుకున్నాడేగాని 'ప్రవల్లిక' అన్న పేరు మదిలో మెదిలేసరికి ఆనందం వెల్లువెత్తుతోంది. ఆమె మాటలే. ఆమెతో జరిగిన సంభాషణే, ఆమె అడిగిన కోరికే పదే పదే మార్మోగుతోంది యదలోతుల్లో. మరచిపోదామన్నా మరచిపోలేకపోతున్నాడు. ఎలా మరచిపోగలడు? మల్లెల పరిమళాలని, మొగలిపూల సుగంధాన్ని, రేరాణి పూలతావిని ఎవరైనా మరవగలరా? మధురమైన పాటని, తీయతేనియలొలుకు కోయిల కంఠాన్ని, అరవిరిసిన ప్రసూన అందాల్ని, అల్లనల్లన సాగే సెలయేటి గలగలల్ని, అలరించే చంటి పాప లేత నవ్వుల్ని, ఎంత కర్కశుడైనా నిరాదరించగలడా? పూత రేకుల కమ్మదనం, పైరగాలి స్పర్శలోని సౌకుమార్యం, భావవాహినిలోని గొప్పతనం వీటన్నిట్నీ ఎలా మరవగలడు. ఏ దానికదిగానే అన్నీ మధురమైనవే. మరీ మరీ మదిదోచేవే. కానీ ఆ లక్షణాలన్నీ ఒక చోటే చేరి రంగరించబడి ప్రవల్లిక అనే రూపు దాల్చి నిన్ను చేరుతానని నివాళిస్తూ వుంటే ఆ హాయి, ఆ మత్తు, అందులోని ఆనందం ఎలా..ఎలా..ఎలా మరవగలడు.



ప్రేమించడం గొప్పకాదు. ప్రేమించబడడమే ఒక వరం. ఆ వరం తనకి లభించింది.

కానీ తన స్థితి ఏమిటి? ఆ ప్రేమను అందుకునే అవకాశం వున్నా, అర్హత మాత్రం తనకుందా? అలాగని ఆశల పల్లకిలో ఆనందపు పయనమాచరిస్తున్న ఆమె ఆశలకి ఎలా అడ్డుకట్టవేయగలడు? ఆ ఆశల్ని ఎలా తుంచేయగలడు? ఆ శక్తి తనకుందా? అసలు ఆలోచిస్తే అది పాపం కాదా?

అంతలోనే మరోవైపు నుంచి ఆలోచన. 'ప్రవల్లిక తనపై ఆశలు కల్పించుకునే రీతిగా తనెప్పుడైనా ప్రవర్తించాడా? తన పరిస్థితి తెలిసిన వాడవడంతో సంస్కారం వున్నవాడు కాబట్టి తనకు తెలిసి ఏనాడూ ఆశలు కల్పించలేదు. అది ముమ్మాటికీ నిజం. కానీ ఇదెలా జరిగింది. తను ఆమె పట్ల మెలిగిన స్నేహాన్ని ప్రేమ అనుకుందా? అదేగాని నిజమైతే అది తన పొరబాటా?' ఇలా ఇన్ని ఆలోచనలకీ మూలమైన ఉదయం ప్రవల్లిక తనతో మాట్లాడిన మాటలు గుర్తొచ్చాయి గగన్‌కి.


''నా గురించి, నా మదిలో ఆశల గురించి అన్ని కోణాల నుంచి విపులంగా చెప్పాను. ఔనంటారో కాదంటారో అన్నీ మీకే వదిలేస్తున్నాను'' అంది ప్రవల్లిక. ఆమె తనని చేపట్టాలనే కోరికని తన దగ్గర బహిర్గతం చేసి చివ

## సహజం

సినిమాల్లో ఎక్కువగా అక్రమ సంబంధాల గురించి చర్చ జరుగుతుంటుంది. అయితే ఇలాంటి సంబంధాలు నిత్య జీవితంలో కామన్‌గా తారసపడుతుంటాయి. 'ఇలాంటి సంబంధాలు చాలా ప్రోబ్లెమ్స్ వస్తాయి. అందుకే ఇలాంటివాటికి ఎవ్వరైనా దూరంగా ఉండాలి. సినిమాల్లో ఎంతో గ్లామర్‌గా చూపిస్తున్నారని వాటిని జనం అనుకరిస్తే చాలా ప్రమాదం. సినిమా వేరు జీవితం వేరు' అంటోంది అమృతా అరోరా.

రగా అన్న మాటలవి. అప్పట్నుంచే గగన్ మనసంతా అంత అల్లకల్లోలం అయింది.

అయితే దొరికిన అవకాశాన్ని వదులుకుంటే రాదనే తొందరలో ఏదో మత్తులో అలా అడిగింది గాని, ఆ వేడి తగ్గాక ఇప్పుడు ప్రవల్లిక కూడా ఆలోచిస్తోంది. 'తనలా తొందరపడి అడిగి ఉండవలసింది కాదేమో' అని. ఎందుకంటే ఎంతైనా తను ఆడపిల్ల. తనకి కొన్ని పరిధులు, పరిమితులు వున్నాయి. ఇలా అడగడం వల్ల ఆమె వాటినతిక్రమించిందేమోనన్పిస్తోంది ప్రవల్లికకి.




★ ★ ★

''ఆంటీ నాక్కాస్త జడవేసి పెట్టరా?'' అన్న మాట విని ఉలిక్కిపడింది ప్రవల్లిక. తనింతవరకూ వినని కొత్త గొంతు. కొత్త పిలుపు. చేస్తున్న పనినాపి వెనక్కి తిరిగిందామె.

పక్కనే ముద్దులొలికే చిన్నారి పాప. మూడు, నాలుగేళ్ళుంటాయి. అప్పటికే స్నానమైనట్టుంది. ఖరీదైన ఫ్రాక్ వేసుకుని, ముఖానికి పౌడర్ రాసుకుని బొట్టుపెట్టుకున్నట్టుంది. ఆ పాపనిదివరకెప్పుడూ చూడకపోడంతోను, ఇంత తెల్లారే సరికి తమ ఇంట్లో తనని అంత చనువుగా పలకరించడంతోనూ ఎవరై వుంటుందో తెలియని సందిగ్ధంలో పడిపోయిందామె.

''వల్లీ ఆంటీ అంటే మీరే కదూ!'' ఆమె అలాగే వుండిపోడంతో తను సరైన వ్యక్తి దగ్గరకొచ్చానో లేదోనని రెట్టించి అడిగిందా పాప.

ముద్దులు మూటగట్టే ఆ ప్రశ్నతో ఆలోచనల్ని విరమించి ఈ లోకంలోకొచ్చింది ప్రవల్లిక.

''ఔనమ్మా! ఎవర్నువ్వు? ఇక్కడికెలా వచ్చావ్?'' అడిగింది. ఆ మాటల్లో ఆశ్చర్యంపాలు ఇంకా తగ్గలేదు.

ఆ మాటకి పాప ''ఓహ్..సారీ..మీకు నేను తెలీదు కదూ..? నా పేరు అన్నపూర్ణ..నాన్నగారితో రాత్రి వచ్చాను'' అంది. ఆ మాటతో ఆశ్చర్యం మరింత ఎక్కువైన ప్రవల్లికకు ఏదో అర్థమైనా, పూర్తిగా ఏమిటో అర్థం కాలేదు. ఆశ్చర్యం ఆమెను పూర్తిగా వీడలేదు.

అందుకే అడిగింది ''మీ నాన్నగారెవరు?'' అని.

ఆ మాటకి ''నేనే'' అన్నమాట వెనక నుంచి విన్పించి అటు తిరిగింది. అక్కడ గగన్.

ఒక్కక్షణం ఏం జరుగుతోందో, ఏం వింటున్నదో అర్థం కావడం లేదామెకు. తేరుకున్న తర్వాత నెమ్మదిగా అడిగింది-''మీరూ..మీరెప్పుడొచ్చారు? ఈ పాప..'' అంటూ అర్ధోక్తిగా ఆగిపోయింది.

''రాత్రే వచ్చాము. పదిన్నరైంది వచ్చేటప్పటికి. అందుకే మేం రావడం మీకు తెలియలేదు. ఇంక మీ రెండో ప్రశ్నకి మా పాప జవాబు చెప్పింది కదా?'' అన్నాడు.

ఆ జవాబుతో ఆమె ఆశ్చర్యానికంతం లేకుండాపోయింది. ఆమె మదిలో వేనవేల ప్రశ్నలు. వాటికి వాటంతటవే దొరికే జవాబులు. అంతలోనే అవి నిజమో కాదోననే అనుమానాలు. ఆ స్థితిలోనే అన్నపూర్ణ జడవేయడం పూర్తి చేసిన ప్రవల్లికకు ''థాంక్స్'' చెప్పి అక్కడ్నుంచి తుర్రుమందా పాప. ఇంతలో పెరట్లోకెళ్లి వస్తున్న గగన్ కన్పించాడు.

ఆమె ఆగలేకపోయింది. అందుకే అతడ్నాపింది. ఆమె మదిలో జవాబు దొరకని ప్రశ్నలన్నింటినీ కలిపి ఒకే మాట రూపంలో వచ్చిందామె నోటినుంచి.

''అల్లరికీ, ఆటపట్టించడానికీ కూడా ఒక హద్దుంటుంది. పెళ్ళి కాకుండా తండ్రయిన వాళ్ళున్నారంటే నమ్మడా



## సలహా

**'ఆరోగ్యమే మహాభాగ్యం' అంటారు కదా. అయితే తారలు షూటింగ్స్‌తో బిజీగా ఉండి చాలా ఫీలవుతుంటారు. ఎందుకంటే షూటింగ్స్ హడావిడిలో ఆరోగ్యాన్ని లెక్కచేయక తర్వాత అనారోగ్యం పాలవుతారు. ఇప్పుడు కింశర్మ కూడా అలాగే అనుకుంటోంది. మొన్నామధ్య ఓ ప్రోగ్రాంకి అటెండ్ అయిన కింశర్మ తెల్లవార్లూ డ్యాన్స్ చేసి తెల్లారక చాలా అనారోగ్యంతో బాధపడింది. యువరాజ్ విరహం ఆమెని ఇలా చేసిందని మరో వర్గం కామెంట్ చేస్తున్నారు.**

నికి వెర్రి వాళ్ళెవరూ లేరిక్కడ'' అంది బుంగ మూతి పెడుతూ. ఆమెకతడు చెప్పిన మాటలు నమ్మకం కలగటం లేదు. ఎవరో పాపను తెచ్చి తన నాటపట్టిస్తున్నాడనే ఆమె ఊహ. అందుకే ఆమె అలాగంది.

## ప్రాధాన్యత

**జీవితంలో కొన్ని మధురానుభూతుల్ని మిస్ చేసుకోకూడదు. ఏ టైంలో జరగాల్సింది ఆ టైంలో జరగాలి. సుస్మితా సేన్ కూడా ఇదే అభిప్రాయంతో ఉంది. జీవితంలో క్రమశిక్షణ, పనిపట్ల అంకితభావం ఉండాలని చెప్పే సుస్మితా పెళ్ళి మాట మాట్లాడితే మాత్రం కాస్త టెన్షన్ ఫీలవుతుంది. 'జీవితానికి పెళ్ళి ఒక అర్థం, పరమార్థం ఇస్తుంది. జీవితంలో సెక్స్ ప్రధానం అయినా సెక్సే జీవితం కాదు' అంటుంది. 'కిస్నా' చిత్రం షూటింగ్‌తో సుస్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది.**

ఆ మాటవిన్న గగన్ ''ప్రవల్లికా! మనం నమ్మినా, నమ్మకపోయినా కొన్ని నిజాలుంటాయి లోకంలో. అలాంటిదే ఈ పాప- నా కన్నకూతురనే నిజం కూడా'' అన్నాడు.

ఆ మాట విన్న ప్రవల్లిక తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది. ఆ స్థితిలో వున్న ఆమె నోటి నుంచి కాస్సేపటి వరకూ జవాబు రాదని గగన్‌కి తెలుసు. అందుకే అతడే తిరిగి అన్నాడు.

''ప్రవల్లికా! నేను చెబుతున్నది నిజమే. నాకిదివరకే పెళ్లయింది. మా అనురాగ దాంపత్యానికి గుర్తుగా కలిగిన ఫలమే ఈ పాప. ఈ విషయం నీకిన్నాళ్ళూ చెప్పాల్సిన అవసరం రాలేదు. అందుకే చెప్పలేదు. అదీకాక ఆనందంగా చెప్పే స్థితి కూడా కాదు నాది. నీతో ఇన్నాళ్ళూ చనువుగా మెలిగాను. దాన్ని నువ్వు ఇంకోలా అర్థం చేసుకున్నావు. అలా అర్థం చేసుకుంటావనుకోలేదు నేను. ఎందుకంటే నా తత్వమే అంత. అలాగని ఆశలు కల్పించినట్టు నేనెప్పుడూ ప్రవర్తించలేదు. జస్ట్ జోవియల్‌గా వుండే వాడ్ని. ఇందులో నిన్ను తప్పుబట్టడానికీ లేదు. అందుకే నీ మదిలో భావాల్ని బయటపెట్టావు. కానీ దానికి నీకేమని సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. అందుకే జవాబుగా పాపను తీసుకొచ్చాను'' అన్నాడు.

ఆ మాట విన్న ప్రవల్లిక ''అయామ్ సారీ గగన్ గారూ! తొందరపడ్డాను'' అంది. ఆ అనడంలో నిజాయితీ వుంది.

''ఇట్సాల్ రైట్ '' అన్నాడు గగన్. కానీ అతడి మాటల్లో ఏదో కోల్పోయిన భావం కనిపెట్టింది. అందుకే అతడ్ని ఆ స్థితి నుంచి మరల్చాలనే ఉద్దేశ్యంతో ''పాప చాలా ముద్దొస్తూందండీ అచ్చం మీ పోలికే. తండ్రి పోలిక వున్న ఆడపిల్ల అదృష్టవంతురాలంటారు'' అంది.

''అందరూ అన్న మాట అబద్ధమని నేనంటాను'' అన్నాడు జీవం లేని నవ్వుని పెదాల పైకి తెచ్చుకుని.

అతడి డొంక తిరుగుడు మాటల తీరు తెలిసిన ప్రవల్లిక అడిగింది ''ఎందుకని?'' అని.

''ఎందుకంటే ఆ పాప తల్లిలేని దురదృష్టవంతురాలు కాబట్టి'' అన్నాడు.



ఆ మాటతో ఒక్కసారిగా ఉలిక్కిపడిందామె. అతడేమంటున్నాడో అర్థం కాలేదామెకి. అదే విషయం అడిగింది.

''ఔను ప్రవల్లికా! ఆ బిడ్డతల్లి, అదే నా భార్య ఆమెను ప్రసవించాక దైవాన్ని చేరుకుంది. ఇన్నాళ్ళూ తాతగారింట్లో పెరిగింది అన్నపూర్ణ. వాళ్ళు కూడా పెద్దవాళ్ళయిపోవడంతో ఈ బిడ్డని సాకే ఓపిక లేదని, అందుకే ఇక చూడలేమనీ అంటున్నారు. అందుకే తీసుకొచ్చేసాను. తేవడమంటే తెచ్చానుగాని ఆ పాపనెలా సాకాలో నాకర్థం కావటం లేదు. పోనీ ఏదైనా హాస్టల్‌లో చేర్పిద్దామంటే ఇంకా చిన్నతనం. ఏం చెయ్యాలో పాలుపోవటం లేదు'' అన్నాడు.

ఆ మాట విన్న ప్రవల్లిక ''మీరేమనుకోకపోతే నాదో చిన్నమాట..'' అంటూ ఆగిపోయింది.

ఆ మాట విన్న గగన్ ''మళ్ళీ పెళ్ళి చేసుకోవచ్చుగా? అనడుగుతావ్ అంతేనా? కానీ ప్రవల్లికా.. ఈ లోకంలో కొత్తవాటికున్న విలువ సెకండ్ హేండ్ వాటికుండవు.

అంతవరకెందుకూ నా విషయం తెలియక మొన్న నన్ను కోరిన కోరిక ఈరోజు నువ్వే కోరకపోవచ్చు. అందుకే ఆరోజు నీకే జవాబూ చెప్పలేదు'' అన్నాడు.

అతడి సంగతి పూర్తిగా తెలిసినా ఈ మాటతో మరింత ఎత్తుకెదిగిపోయాడతడు ఆమె హృదయంలో. అతడి సంగతి పూర్తిగా తెలిసినామె కొద్ది క్షణాల క్రితం నిరాశకు గురైన మాట వాస్తవం. ఆ తర్వాత ఆమె మనసంతా జాలితో నిండిపోయింది. కాని ఈ మాటతో ఆ భావాలన్నిటి స్థానంలో అతడ్ని తప్పక పొందాలనే దృఢనిశ్చయం చోటు చేసుకుంది.

అందుకే ఆమె అంది ''ఈరోజు కూడా నేనదే కోరిక కోరితే కాదనరా?'' అని.

ఆ మాట విన్న గగన్ ''అదేగాని నిజమైతే నాకంటే అదృష్టవంతుడుండడీ లోకంలో'' అన్నాడు. ఆ మాటలో ఎన్నో భావాలు ద్యోతకమౌతున్నాయి.

ఇంతలో పరుగు పరుగున వచ్చిన అన్నపూర్ణ ప్రవల్లికతో ''ఆంటీ.. ఆంటీ.. మరేమో'' అంటూ ఏదో చెప్పబోయింది.

ఆ పిల్ల మాటకడ్డుపడుతూ ప్రవల్లిక ''నన్ను ఆంటీ అని పిలవకూడదమ్మా. ఈరోజు నుంచీ 'అమ్మా' అని పిలవాలి'' అంది ఆమెనెత్తుకుని ముద్దాడుతూ. అలా ముద్దాడుతున్నప్పుడు గగన్ వైపు చిలిపిగా చూసింది. ఆ చూపులో ఎన్ని భావాలో!